www.navatelangana.com
నవతెలంగాణ
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
మంగళవారం 25 జులై 2023
1

విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సెప్టెంబర్ 19 నుండి అక్టోబర్ 16 వరకు సిక్కిం రాష్ట్రంలో పర్వతారోహణంలో పాల్గొనేందుకు ఖర్చుల నిమిత్తం విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవనంలో కలెక్టర్ ఛాంబర్‌లో కెరమెరి మండలానికి చెందిన గిత్తే రుక్మాజి, ఇటాబాయి కుమారుడు గిత్తే కార్తిక్‌కు పర్వతారోహణంలో పాల్గొనేందుకు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. కార్తీక్ తల్లిదండ్రులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



ఒర్రెలో పడి రైతు మృతి

నవతెలంగాణ - సిర్పూర్(టి)

లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రైతు గంట చీకటి(68) గ్రామ శివారులో ఒర్రెలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్టు ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం చీకటి మనుమడితో కలిసి ఎడ్లను మేపడానికి వెళ్లాడు. కొన్ని రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో ఒర్రె ఉధృతంగా ప్రవహించడంతో ఇంటికి వెళ్లే క్రమంలో ఒక ఎద్దు అందులో పడి కొట్టుకుపోతుండగా దాన్ని కాపాడడానికి వెళ్లి ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. మనుమడు సుశాంత్ చూస్తుండగానే చీకటి నీటిలో కొట్టుకుపోయాడు. స్థానికులు, ఇద్దరు కుమారులు వెతకగా ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం మృతదేహం నీటిపై తేలియాడింది. భార్య ఈశ్వరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



క్యాండిల్స్‌తో నిరసన

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడిని ఖండిస్తూ సోమవారం సిర్పూరు నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్స్‌తో నిరసన చేపట్టారు. సాయంత్రం స్థానిక రాజీవ్ చౌక్‌లో నిర్వహించిన ఈ నిరసన గంట పాటు కొనసాగింది. ఈ సందర్భంగా అసోషియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి విల్‌ఫ్రెడ్, కెబి మోసెస్ మాట్లాడుతూ క్రైస్తవులపై జరుగుతన్న దాడులను ప్రతీ ఒక్కరు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా చర్చీల పాస్టర్స్, క్రైస్తవులు పాల్గొన్నారు.

బూడిదిగడ్డ బస్తీలో రీడింగ్ రూమ్ ప్రారంభం

తాండూర్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని సోమవారం బూడిదగడ్డ బస్తీలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్‌తో కలిసి రీడింగ్ రూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుస్తక పఠనం వల్ల మేధోశక్తి పెంపొందుతుందని తెలిపారు. అనంతరం కాలనీవాసులకు శాశ్వత ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ప్రజల మధ్య కేటీఆర్ జన్మదిన వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత, వార్డ్ కౌన్సిలర్ గడ్డం అశోక్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈత చెట్లతో చెరువు కట్టకు బలం



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని గోపాల్‌పేట్ గ్రామ చెరువు కట్టపై ఎంపిడిఓ సరోజ గ్రామ సర్పంచ్ సల్ల గంగవ్వతో కలిసి 500 ఈత మొక్కలను నాటారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ ఈత మొక్కలు పెరిగాక చెరువు కట్ట కోతకు గురి కాకుండా ఉంటుందన్నారు. చెట్లు పెరిగిన తర్వాత గీత కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాహితి, నాయకులు సాయన్న, ఎపిఓ లక్ష్మారెడ్డి, గీత కార్మికులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయం చేయాలని మహిళ వినతి

కాగజ్‌నగర్ : తనకు న్యాయం చేయాలని పట్టణానికి చెందిన రేష్మాబేగం కోరింది. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తనను యూట్యూబ్ రిపోర్టర్ సర్ఫరాజ్ లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని, మూడు రోజుల క్రితం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె వాపోయింది. ఒక రాజకీయపార్టీ అతనికి మద్దతుగా నిలువడంతోనే అతనిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించింది. వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరింది.

నేటి నుండి ఉచిత కంటి పరీక్ష శిబిరం పున:ప్రారంభం

కాగజ్‌నగర్ : ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజా లైఫ్ కేర్ ఆసుపత్రిలో ప్రతీ మంగళవారం నిర్వహించే ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నేటి నుండి పున:ప్రారంభించనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు. కంటి శుక్లాలు ఉన్న వారు, కంటి చూపు మందగించిన వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పరీక్షలకు హాజరయ్యేవారు ఆధార్‌కార్డు, రేషన్ కార్డు జిరాక్స్‌లతో పాటు రెండు ఫోటోలు తీసుకురావాలని సూచించారు. ఇక నుండి ప్రతీ మంగళవారం ఈ శిబిరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పూర్తి వివరాలకు 8008880802 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

27న ధర్నాను విజయవంతం చేయాలి

సిర్పూర్(టి) : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరికె శ్రీకాంత్ అన్నారు. కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 19వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పట్ల తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, వివిధ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులను మాత్రం చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ నెల 27న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గణేష్, భార్గవ్, రాజ్‌కుమార్, లక్ష్మి తారా, నగేష్, దుర్గా, రాజన్న మారుతి పాల్గొన్నారు.

శిథిలావస్థలోని భవనాలు కూల్చేయాలి

కాసిపేట : శిథిలావస్థలో ఉన్న మండలంలోని సాలేగూడ, బుగ్గగూడెం ప్రాథమిక పాఠశాలల భవనాలను కూల్చివేయాలని ప్రజావాణిలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఎంఏ అలీంకు వినతిపత్రం అందించారు. పాత భవనాలు ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిని వెంటనే కూల్చివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ప్రధాన కార్యదర్శి మడావి వెంకటేశ్, ఉపాధ్యక్షుడు పెంద్రం శంకర్, ఆత్రం సంజీవ్, పెంద్రం ప్రభాకర్, ఆత్రం మహేశ్, టేకం భీంరావ్, చిక్రం రాందాస్ పాల్గొన్నారు.

లత హైస్కూల్‌ను సీజ్ చేయాలి

మందమర్రి: పట్టణంలోని లత హైస్కూల్‌ని సీజ్ చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఎంవి గుణ సోమవారం జిల్లా విద్యా శాఖధికారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేస్టేషన్ రోడ్డులోని లత హైస్కూల్‌లో అనుమతి లేకున్నా నవోదయ కోచింగ్ పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుండి వేలల్లో ఫీజు వసూలు చేస్తున్నారన్నారు. ఒకే కాంపౌండ్‌లో బాలికల, బాలుర హాస్టల్స్ నిర్వహిస్తున్నారన్నారు. స్కూల్ టైంలోనే ఫస్ట్ ఫ్లోర్‌లో మున్సిపాలిటీ అనుమతి లేకున్నా నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ బొడ్డు వినోద, ఆసంపల్లి రమ, లక్ష్మి, సిద్ధు, కుమార్ పాల్గొన్నారు.

సింగరేణి ఎగ్జిక్యూటివ్స్‌కి క్వార్టర్ల కౌన్సెలింగ్

మందమర్రి : మందమరి ఏరియా కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం సింగరేణి ఎగ్జిక్యూటివ్స్‌కి క్వార్టర్ల కేటాయింపు కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్‌కు 10 క్వార్టర్స్ ప్రకటించగా 10 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. సీనియార్టీ ప్రకారం 5 మంది ఎగ్జిక్యూటివ్స్‌కి క్వార్టర్స్ కేటాయించామని పర్సనల్ మేనేజర్ శ్యామ్‌సుందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాజేశ్వర్‌రెడ్డి, డివైపిఎం ఆసిఫ్, ఆఫీస్ పర్సనల్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ రాజలింగు పాల్గొన్నారు.

నీటి నిల్వను తొలగించాలి

నార్నూర్ : ఐదు రోజులుగా కురుస్తున్న వర్షంతో పొలంలో ఉన్న నీటి నిల్వను కాలువ ద్వారా తొలగించాలని ఏఈఓ సాయికృష్ణ రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని బలాంపూర్, తాడిహత్నూర్ గ్రామాల్లో వర్షంతో దెబ్బతిన్న పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు అధైర్యపడొద్దని సూచించారు. పంటల కోసం కావాల్సిన ఎరువులు, మందులపై అవగాహన కల్పించారు.

ఆర్థిక చేయూతకు అవరోధం..!

- జిల్లాకు వచ్చిన నిధులు రూ.కోటి మాత్రమే
- నియోజకవర్గానికి 300మందికి అందజేయాలని నిర్ణయం
- లబ్ధిదారుల ఎంపిక పూర్తి..నిధుల లేమితోనే సమస్య
- చెక్కులు అందించడం ఆలస్యమయ్యే అవకాశం
- బీసీ కుల వృత్తిదారులకు ఆదిలోనే అవాంతరాలు

బీసీ కుల వృత్తులకు అందించనున్న ఆర్థిక చేయూతలో ఆదిలోనే అవరోధం ఏర్పడుతోంది. లబ్ధిదారులకు ఈ నెల 25వ తేదీ నుంచి పంపిణీ చేయాలని భావించినా..జిల్లాకు సరిపడా నిధులు రాకపోవడంతో ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. తొలి విడతలో నియోజకవర్గానికి 300మంది చొప్పున అందజేయాలని ప్రభుత్వం ఆదేశించినా..ఇందుకు అవసరమైన నిధులు మాత్రం విడుదల చేయలేదు. కేవలం జిల్లాకు రూ.కోటి మాత్రమే విడుదల కావడంతో మిగితా వాటి కోసం అధికార యంత్రాంగం ఎదురుచూస్తోంది. దీంతో బీసీ కుల వృత్తి దారులకు ఆర్థిక చేయూతలో ఆలస్యమవుతోంది. దరఖాస్తుల పరిశీలన పూర్తయి నెల రోజులు గడుస్తున్నా..ఆర్థిక సాయం అందించడంలో ఆలస్యం కావడంలో లబ్ధిదారుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. అర్హులైన లబ్ధిదారుల జాబితాను అధికారులు జిల్లా ఇంఛార్జీ మంత్రికి పంపించారు. అందులో నుంచి ఎవరికి తొలి విడతలో అందజేస్తారనేది ప్రజాప్రతినిధుల చేతుల్లోనే ఉన్నట్లు తెలుస్తోంది.



సర్వే నిర్వహిస్తున్న మెప్మా సిబ్బంది(ఫైల్)

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం బీసీ కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగించే వారికి ఆర్థిక చేయూతనందించాలని భావించింది. ఇందుకు జిల్లాల వారీగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా అధికార యంత్రాగానికి ఆదేశాలు జారీ చేసింది. బీసీ కులాల్లోని 15 కుల వృత్తులకు చెందిన వారు దరఖాస్తులు స్వీకరించారు. వీటిని మున్సిపాలిటీ, గ్రామాల వారీగా పరిశీలన చేసిన అధికారులు అర్హులైన వారిని గుర్తించారు. ఆదిలాబాద్ జిల్లాలో 11,721 మంది దరఖాస్తులు చేయగా.. ఇందులో 6340మంది ఆర్థిక సాయానికి అర్హులుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కుల వృత్తిమీద ఆధారపడిన జీవనం సాగిస్తున్న వారికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వ సూచన మేరకు అర్హులను ఎంపిక చేశారు. ఈ జాబితాలను జిల్లా ఇంఛార్జి మంత్రికి పంపించారు. అక్కడి నుంచి నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు చేరినట్లు తెలుస్తోంది. తొలి విడతలో నియోజకవర్గానికి 300మంది చొప్పున ఈ సాయం అందించాలని భావించారు. ఈ లెక్కన ఉమ్మడి జిల్లాలో 3వేల మందికి అందించనున్నారు. కానీ నిధులు విడుదలలో జాప్యం జరుగుతుండటంతో లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు.

జిల్లాకు రూ.7కోట్లు అవసరం

ప్రభుత్వం తొలి విడతలో నియోజకవర్గానికి 300మంది చొప్పున ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 10 నియోజకవర్గాలు ఉండగా తొలి విడతలో 3వేల మందికి ఈ ప్రయోజనం కల్పించనున్నారు. ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున అందజేయాలంటే ఉమ్మడి జిల్లాకు రూ.30కోట్ల నిధులు అవసరమవుతాయి. కానీ ప్రస్తుతం ప్రభుత్వం జిల్లాకు రూ.కోటి చొప్పున మాత్రమే నిధులు విడుదల చేసింది.దీంతో నిధుల లేమి సమస్యల కారణంగా లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించడం ఆలస్యమవుతోంది. వాస్తవానికి ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు లబ్ధిదారుల గుర్తింపు పూర్తిచేసి ఈ నెల 25వ తేదీ నుంచి ఆర్థిక సాయం డబ్బులు చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేయాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ.. నిధులు రావడంలో ఆలస్యం కావడం మూలంగా మంగళవారం నుంచి పంపిణీ చేయడానికి అవాంతరం ఏర్పడుతోంది. ప్రభుత్వం మాత్రం ప్రతి నెలా లబ్ధిదారులకు ఈ సాయం అందజేస్తామని..ఇది నిరంతర ప్రక్రియ అని చెబుతోంది. కానీ తొలి విడతలోనే ఆలస్యం కావడంలో మలి విడత సాయంపై లబ్ధిదారుల్లో అనుమానాలు తలెత్తుతున్నాయి. మరోపక్క ఇప్పటికే నియోజకవర్గాల వారీగా ప్రజాప్రతినిధుల ద్వారా ఎంపిక చేసిన అర్హుల జాబితాలు అధికారులకు చేరినట్లు తెలుస్తోంది. నిధులు రాగానే పంపిణీ చేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

నిధులు రాగానే అందజేస్తాం : రాజలింగు, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి, ఆదిలాబాద్

జిల్లాలో బీసీ కుల వృత్తిదారులకు అందించే ఆర్థిక సాయం కోసం దరఖాస్తులు చేసిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాం. ఇందులో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి జాబితాను జిల్లా ఇంఛార్జి మంత్రికి అప్పగించాం. ప్రస్తుతం జిల్లాకు రూ.కోటి నిధులు వచ్చాయి. మిగితా అవసరమైన నిధులు రాగానే లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటాం.

సెంటిమెంట్‌ను వాడుకుంటూ బీఆర్ఎస్ మోసం

- కలెక్టరేట్ల ఎదుట బీజేపీ ధర్నాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్


9 ఏండ్లుగా తెలంగాణ ప్రజల సెంటిమెంటును వాడుకుంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గంగారెడ్డి అన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని డిమాండ్‌తో కలెక్టరేట్ ముట్టడి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం బాటసింగారంలో మొదటగా ప్రారంభించిన డబుల్ బెడ్రూమ్‌లు నేటికీ పూర్తి చేయలేదన్నారు. ఈ మోసాన్ని ఎండగట్టేందుకు కార్యక్రమం చేపట్టామన్నారు. జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గతంలోలాగే మళ్లీ మోసం చేయడానికి బీఆర్ఎస్ నాయకులు సిద్ధమయ్యారని, ఈసారి ఓట్లు అడగడానికి వస్తే హామీలపై నిలదీయాలని తెలిపారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లు కట్టిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్న మోసం చేశారని అన్నారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆదినాథ్, లోక ప్రవీణ్‌రెడ్డి, మయూర్ చంద్ర, సుహాసినిరెడ్డి, లాలా మున్న, గంగారెడ్డి, చిలుకూరి జ్యోతిరెడ్డి, రాందాస్, ధోని జ్యోతి, దినేష్ మటోలియ, ఆకుల ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : ఎన్నికల్లో బీఆర్ఎస్ పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మోసం చేసిందని, దాన్ని కప్పిపుచ్చడానికి గృహలక్ష్మి పేరుతో కొత్త నాటకానికి తెరతీసిందని బిజెపి మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య అన్నారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం నిరసన కార్యక్రమంలో లబ్ధిదారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇండ్ల కోసం కేటాయించిన నిధులు పక్కదారి పట్టించారని అన్నారు. వివిధ ప్రాంతాల్లో నిర్మించిన ఇళ్లను కూడా పేదలకు కేటాయించలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం జిల్లాల వారీగా అనేక మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, లేదంటే లబ్ధిదారులతో కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాల్వాయి హరీష్‌బాబు, అజ్మీరా అత్మారాం నాయక్, కొంగ సత్యనారాయణ, నాయకులు చేర్ల మురళి, కొట్నక విజయ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి, సొల్లు లక్ష్మి, మాజీ జెడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, నాయకులు సింధం శ్రీనివాస్, ఈర్ల విశ్వేశ్వర్‌రావు, గోలెం వెంకటేష్, ఏల్ములే శంకర్, ముత్తు అశోక్, ఎల్ములే శంకర్, సర్పంచులు ధోతుల శ్రీనివాస్, పుల్ల అశోక్, మహేష్ యాదవ్, దంధరే శంకర్, కార్తిక్, డోకే మల్లేష్, పురుషోత్తమాచారి పాల్గొన్నారు.



ఉపాధి హామీ బిల్లు ఇప్పించండి సారూ..

బెజ్జూర్: ఉపాధి హామీ పనులు చేపట్టి నాలుగు నెలలు గడుస్తున్నా బిల్లులు రావడం లేదని మండలంలోని మర్తిడి గ్రామానికి చెందిన ముడిమడుగుల పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మే నెలలో మండలంలోని బొగుడగూడ గ్రామ పంచాయతీలో సుమారు రూ.5లక్షలతో పాధిహామీ పనులు చేపట్టినట్టు తెలిపారు. నాలుగు నెలలు గడుస్తున్నా సర్పంచ్ బిల్లులు ఇవ్వడం లేదని, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. పనులు చేసి బిల్లుల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని వాపోయాడు. లంబడిగూడ గ్రామ పంచాయతీలో ఈ పనులకు సంబంధించిన డబ్బులు గ్రామ పంచాయతీ ఖాతాలో రూ.4.88 లక్షలు జమైనప్పటికీ లంబడిగూడ సర్పంచ్ బెడకల శోభ ఇవ్వడం లేదని తెలిపాడు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు.



ఆర్కే-5 గనిలో భద్రతపై అవగాహన

నస్పూర్ : ఆర్‌కే-5 గనిలో సోమవారం భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రమాదాల నివారణ పట్ల ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని బెల్లంపల్లి సేఫ్టీ జీఎం కెహెచ్ఎన్ గుప్తా అన్నారు. నా భద్రత నా బాధ్యత, నా భద్రతే నా కుటుంబ భద్రత అనే నినాదాన్ని కార్మికులకు వివరించారు. వారోత్సవాల సందర్భంగా కార్మికులు పని ప్రదేశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణతో కూడిన పని విధానాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సింటాస్ ఇన్‌చార్జి శర్మ , శ్రీరాంపూర్ ఏరియా రక్షణ అధికారి శ్రీధర్‌రావు, గ్రూప్ ఏజెంట్ ఏవి రెడ్డి, గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్, గ్రూప్ ఇంజనీర్ వీరన్న, రక్షణ అధికారి శివయ్య, సంక్షేమ అధికారి రణదీప్‌గౌడ్, పిట్ ఇంజనీర్ రాధాకృష్ణ, అండర్ మేనేజర్ ఎల్లయ్య, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, సూపర్వైజర్లు, మైనింగ్ స్టాఫ్, పిట్ సెక్రెటరీ మహేందర్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.



రక్తహీనత నివారించే మార్గాలపై అవగాహన



నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

గర్భవతులు, కిశోర బాలికలు, మహిళల్లో రక్తహీనత శాతాన్ని నివారించే మార్గాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని సత్తెనపల్లి గ్రామ రైతు వేదికలో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అనీమియాసే నిర్మల్ ముక్త్ సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. క్లస్టర్ పరిధిలోని కిశోర బాలికలు, గర్భవతులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ మాట్లాడారు. సాధారణంగా ఇంట్లో లభించే ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించుకోవచ్చన్నారు. అలాగే గర్భిణులు కాకుండా ప్రతి ఒక్క మహిళ 11 గ్రాముల హిమోగ్లోబిన్ శాతాన్ని కలిగి ఉండాలనే లక్ష్యంగా కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆకుకూరలు ఇంటి పరిసరాల్లో పెంచుకొని రోజువారి ఆహారంలో తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిఖిలరాణి, డాక్టర్ శ్రీనివాస్‌తో పాటు ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందింపజేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందింపజేయాలని జిల్లా విద్యాధికారి అశోక్ తెలిపారు. నూతన విద్యా విధానం ప్రకారం రాష్ట్రంలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందింపజేయడానికి రూపొందించిన తెలుగు, ఆంగ్లం, గణితం రిసోర్స్ పర్సన్‌లకు మూడు రోజుల ఎఫ్ఎల్ఎన్ శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ప్రకారం రాష్ట్రంలోని విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల స్థాయి తక్కువగా ఉండటంతో పెంచడం కొరకు ఈ కార్యక్రమంలో అమలు చేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాథమిక విద్య పటిష్టం కొరకు, జిల్లాలోని ప్రాథమిక ఉపాధ్యాయులందరికీ ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అనుకున్న లక్ష్యాలు చేరడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కో ఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, రాష్ట్ర రిసోర్స్ పర్సన్స్ రాజకమలాకర్, శంకర్, భిక్షపతి, వెంకటేష్, నర్సింహ చారి, వెంకటేష్, యాదగిరి అన్ని మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భారత్ బచావో కరపత్రాలు విడుదల



నవతెలంగాణ-కాగజ్‌నగర్

జాతీయోద్యమ ఆకాంక్షల సాధన లక్ష్యంగా భారత్ బచావో కార్యక్రమ నిర్వహణకు ప్రతి ఒక్కరూ సంఘటితం కావాలని భారత్ బచావో రాష్ట్ర కమిటీ సభ్యులు వడ్డేపల్లి మనోహర్, జిల్లా బాధ్యులు నీరటి రాజన్న అన్నారు. మంగళవారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు దళితులు, బీసీలు, మైనార్టీలపై మతోన్మాదుల దాడులు పెరుగుతున్నాయని, పథకం ప్రకారం రాజ్యాంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి మనువాద సంస్కృతి, రాజ్యాంగాన్ని తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ నెల 31న ఇదే భవనంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ మినహా అన్ని రాజకీయ పార్టీలను కూడా ఈ సమావేశానికి పిలువనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఎం జయదేవ్, పిల్లల తిరుపతి, బి నర్సయ్య, అల్లి రాజయ్య, మక్బుల్ హుస్సేన్, బి సీతారాం, వాహబ్, ముంజం ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

వార్డు సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని వార్డు నెంబర్ 1 మరియు 2 లలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ బాల్క శ్యాంకుమార్ (మోనీ) ఆధ్వర్యంలో కాలనీవాసులు సోమవారం మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, కమిషనర్ అంజయ్యకు వినతిపత్రం ఇచ్చారు. రెండు వార్డుల పరిధిలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం లేక ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ ఎక్కడెక్కడ సీసీ రోడ్లు, మురికి కాలువలు కావాలో వినతిపత్రంలో ప్రతిపాదించారు. అదేవిధంగా గంగారాంబస్తీలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటి హాల్‌ను పూర్తి చేయాలని, సర్‌సిల్క్ పార్క్‌లో లైటింగ్ ఏర్పాటు చేసి ఓపెన్ జిమ్ నెలకొల్పాలని, సర్‌సిల్క్ వెల్ఫేర్ మైదానంలో స్టేజీతో పాటు రెండు గదులను నిర్మించాలని పేర్కొన్నారు. ఆయన వెంట కాలనీవాసులు కామ్రె బాబూరావు, మాజిద్, సంతోష్ టాకూర్, సదానందం, జావీద్ ఉన్నారు.

నూతన ఎస్సైగా శ్రీకాంత్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-సిరికొండ



సిరికొండ నూతన ఎస్సైగా శ్రీకాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ విధులు నిర్వర్తించిన నిరేష్ నిజామాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసు శాఖను సంప్రదించాలని సూచించారు.

మండలం ఏర్పాటు చేయాలని కరపత్రాల పంపిణీ

నవతెలంగాణ-తలమడుగు



తలమడుగు మండలంలోని భరంపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని సోమవారం మండల ఉద్యమకారుడు మాజీ జెడ్పీటీసీ బాబన్న పలు గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. మండల ఏర్పాటు అవశ్యకత గురించి పలు గ్రామాల ప్రజలకు వివరించారు. ఝరి, చర్లపల్లి, అర్లి(కె), భరంపూర్ గ్రామాలలో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాగరగౌడ్, మేరుగు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి జన్మదినం సందర్భంగా పలు సామజిక సేవా కార్యక్రమాలను నిర్వహించి, సేవా ధృక్పథాన్ని చాటుకున్నారు. అందులో భాగంగానే స్థానిక కేఆర్‌కే కాలనీలోని వృద్ధాశ్రమంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వృద్ధులతో కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఒకరికొకరు కేక్ తినిపించుకుని జన్మదిన వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా వృద్ధులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు బుట్టి శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో మంత్రి కేటీఆర్ పాత్ర మరవలేనిదని అన్నారు. ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు. భవిష్యత్తులో మంత్రి కేటీఆర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి బైన్వార్ గంగారెడ్డి, నాయకులు ప్రశాంత్, శివకుమార్, సాయి, ఇబ్బు, ప్రశాంత్, అజయ్ పాల్గొన్నారు.



కడెం : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మొక్కలు నాటారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నల్ల జీవన్‌రెడ్డి, ఖానాపూర్ ఆత్మ కమిటీ చైర్మెన్ కానూరి సతీష్, కడెం సర్పంచ్ కొండాపురం అనూష లక్ష్మణ్, ఖానాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయిని మంగ, ఖానాపూర్ నియోజవర్గం సోషల్ మీడియా ఇన్‌చార్జీ ఎండీ హసీబ్, కడెం టౌన్ అధ్యక్షులు కే.రవి, ఖానాపూర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ నలగొండ, కొండుకూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కళ్లెం తిరుపతిరెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి కడెం గ్రామ అధ్యక్షులు చిట్టాటి ముత్తన్న, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండీ కలీం, ఎండీ షర్ఫుద్దీన్, బోర్లకుంట రాజేష్, వేణుగోపాల్ నాయక్, ఆళ్ల రాజేశ్వరి, నేరెళ్ల నరేష్, గంగాధర్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : మండల కేంద్రంలో మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని వేడుకలను పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో



రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆమె వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముధోల్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల నాయకులు అఫ్రోజ్ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మంత్రి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, నాయకులు పోతన్న యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, బషీర్, సంజు, బాబు, శంకర్ పాల్గొన్నారు.

బాసర : మంత్రి కేటీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని సోమవారం సరస్వతి అమ్మవారి సన్నిధిలో స్థానిక బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి సన్నిధిలో ఆలయ అర్చకులు మంత్రి కేటీఆర్ నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మణ్‌రావు, పీఏసీఎస్ చైర్మెన్ వెంకటేష్ గౌడ్, వైస్ ఎంపీపీ నర్సింగ్‌రావు, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ రామారావు, బీఆర్ఎస్ కన్వీనర్ కొర్వా శ్యామ్, అమృత్ పటేల్, జిడ్డు మల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.



శ్రమదానం చేసి గుంతలు పూడ్చిన యువకులు

నవతెలంగాణ-సిరికొండ



ఇటీవల కురిసిన బారీ వర్షాలకు రోడ్డు గుంతల మయంగా మారింది. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన తిమ్మాపూర్ గ్రామ యువకులు తమ గ్రామానికి వెళ్లే రోడ్డును బాగు చేసుకోవాలని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రోడ్డుపై ఉన్న గుంతల్లో మట్టి పోసి మరమ్మతులు చేపట్టారు. అధికారులకు విన్నవించిన పట్టించుకోక, నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. రోడ్డుపై ఉన్న గుంతలకు మరమ్మతులు చేపట్టిన యువకులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ యువకులు జగదీష్, నాగు, శంకర్, బాదిరావ్, అశోక్ పాల్గొన్నారు.

కేజీబీవీలో వైద్యశిబిరం

నవతెలంగాణ-కుభీర్

మండలంలోని కేజీబీవీ పాఠశాలలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఇందులో 180 మంది విద్యార్థినులకు వైద్య చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం రాత్రి ఇద్దరు విద్యార్థినులు బాతు రూమ్‌కు వెళ్లే క్రమంలో ఒక్క సరిగా పాము కాలుకు తగిలింది. దీంతో విద్యార్థినులు పాఠశాల వాచ్‌మెన్‌కు తెలిపారు. వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి అక్కడి నుంచి భైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు. విద్యార్థినులకు ఎలాంటి పాము కాటు వేయలేదని వైద్యులు తెలపడంతో సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. కేవలం విద్యార్థులు భయందోళనకు గురయ్యారని అన్నారు. అదే విధంగా వర్ష కాలం దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తుగా వైద్య చికిత్సలు చేయడం జరిగిందని వైద్యులు ప్రహ్లాద్, సూపర్‌వైజర్ సాయిబాబా అన్నారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వారి వెంట పాఠశాల ప్రిన్సిపల్ వాణి, విద్యార్థులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆడ పిల్లలు, మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని వాటిపై అవగాహన ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని షీటీమ్ ఇన్‌చార్జి ఏఎస్సై సునీత సూచించారు. సోమవారం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ ఎవరైనా ఆకతాయిలు ఇబ్బందులకు గురిచేస్తే భయపడకుండా వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. సైబర్ నేరాలు, 1930 నెంబర్ బాల్య వివాహేలు, మానవ అక్రమ రవాణా, క్యూఆర్ కోడ్, ఫోక్సో యాక్ట్, చట్టాలపై అవగాహన కల్పించారు.

మొహరం వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహరం పండగ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకునేలా ఏర్పాట్లు పూర్తి చేశామని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. సోమవారం స్థానిక 28వ వార్డు పరిధిలోని బొక్కలగూడలో రూ.5 లక్షల వ్యయంతో సవారి బంగ్లా షెడ్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మొహరం పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. ప్రజల కోరిక మేరకు సవారి బంగ్లాలు, షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే దాదాపు రెండు వందల బంగ్లాల వద్ద షెడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని పేర్కొన్నారు. అనంతరం మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పండ్ల శ్రీను, కొండ గణేష్, మిషు, కౌన్సిలర్ పవన్ నాయక్, సాగర్ పాల్గొన్నారు.

మహిళ సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-కుభీర్

మహిళ సంఘాలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని భైంసా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాములు అన్నారు. సోమవారం మండలంలోని పార్డి(బి) గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామంలో ఉన్న 20 మహిళ సంఘాలతో సమావేశం నిర్వహించారు. మహిళలకు ప్రభుత్వం అందించే నిధులు ద్వారా మహిళ సంఘాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. దీంతో పార్డి(బి) గ్రామంలో 20 గ్రూపు సంఘాలకు రూ.1కోటి 25లక్షలు రుణాలు మంజూరు చేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్క గ్రూపు మహిళలు మంజూరైన డబ్బులు సభ్యులందరూ తీసుకుని విడతల వారిగా జమ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీబీ ఫీల్డ్ ఆఫీసర్ అభిలాష్, ఐకేపీ ఎపీఎం రమేష్, సీసీ దత్తాత్రి, సీఏలు సాయినాథ్, రమేష్, వీఓఏల సంఘ మహిళలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కడెం

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ తరి శంకర్ నానమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సలీమ్, రహీమ్, సత్యం, చారి, కుమార్, నర్సయ్య ఉన్నారు.

ఈవీఎంలపై అవగాహన

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని శంకర్‌గూడ గ్రామంలో సోమవారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌పై అధికారులు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో జరుగబోయే ఎన్నికల్లో ఓటర్లు తడబడ కుండ ఓటింగ్ వేసే విధానంపై శిక్షణ నిచ్చారు. ఓటరు తాను ఓటు హక్కును వినియోగించుకునేటప్పుడు వచ్చే వివిధ సాంకేతికత గురించి వివరించారు. ఓటర్లచే మాక్ పోల్ నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో బీఎల్‌ఓలు, అంగన్‌వాడీ ఖుషి వర్త, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని కజ్జర్ల గ్రామానికి చెందిన గడుగు ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో వైద్యం చేయించుకొని గ్రామానికి రావడంతో సోమవారం జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి పరామర్శించారు. దేవాపూర్ గ్రామానికి చెందిన అండర్‌వార్ రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా కుటుంబాన్ని పరామర్శించి, అదే గ్రామానికి చెందిన దాతాజీ రాములు గత ఐదు రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లు కూలడంతో వారి కుటుంబాలను పరామర్శించిచారు. జెడ్పీటీసీ వెంట ఎంపీటీసీలు గోదావరి కమలాకర్, రమేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, రఘు, తిరుపతి, పూర్ణచంద్, ప్రఫుల్‌రెడ్డి, శ్రీనివాస్, గొల్ల శ్రీను, నర్సింగ్, నరేష్ చిన్న భూమన్న, కిరణ్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

నేడు ఇన్‌స్పైర్ నామినేషన్లపై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇన్‌స్పైర్ నామినేషన్లపై ఈ నెల 25న జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు జూమ్ మీటింగ్ ద్వారా ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తామని డీఈఓ టి.ప్రణీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఓరియంటేషన్ క్లాసును అందరూ తప్పక సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో ఇన్‌స్పైర్ నామినేషన్లకు ఆగస్టు 31వ గడువు ఉందని తెలిపారు. అన్ని పాఠశాలల నుంచి ఐదు నామినేషన్లు పంపించాలని తెలిపారు. నామినేషన్ల పంపించడంలో మెలకువలను, అత్యుత్తమ ఐడియాలను పరిచయం చేసేందుకు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక పరిశోధనా సంస్థ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు జూమ్ ద్వారా ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికారులు, పల్లె సృజన ఫౌండర్ బ్రిగేడియర్ గణేషన్, ప్రొఫెసర్ సురేష్ బాబు పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రాజెక్టుల ఎంపికలో మెలకువలు, విభిన్న, వినూత్న అంశాలు, నూతన ఆవిష్కరణలు, సమస్యలకు పరిష్కార మార్గాలు కని పెట్టే విధానాలను వివరిస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్, గణిత, సోషల్ ఉపాధ్యాయులు తప్పక ఈ సమావేశంలో పాల్గొని సద్వినియోగించుకోవాలని తెలిపారు. 10 నిమిషాల ముందే జూమ్ సమావేశంలో జాయిన్ కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కే.రఘు రమణ మొబైల్ నెంబర్ 9440060288 లో సంప్రదించాలని సూచించారు.

ఒకే సమస్యపై మళ్లీ ప్రజావాణికి రావోద్దు : కలెక్టర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజావాణికి వచ్చే అర్జీదారులు ఒకే సమస్యపై మళ్లి మళ్లీ రాకుండా స్పష్టమైన సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఎన్.నటరాజ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. భూసంబంధ, ఆసరా ఫించన్, ఉపాధి కల్పన, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, విద్యా సంస్థల్లో ప్రవేశాలు వంటి సమస్యలపై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే అర్జీదారులు ఒకే సమస్యపై రాకుండా అధికారులు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలనీ అన్నారు. దరఖాస్తులను పరిశీలించి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి, పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వర్షంతో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-నార్నూర్

బారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లను సోమవారం ఎంపీడీఓ కావల రమేష్ పరిశీలించారు. మండలంలోని చిత్తగూడ, ధానుగూడ, గుంజాల గ్రామాన్ని సందర్శించి, డ్యామేజ్ అయిన బీటీ రోడ్లు, మార్గమధ్యలో ఉన్న రోడ్లను కల్వర్టులను పరిశీలించారు. వారి వెంట సర్పంచ్ కైలేశ్వరి సాగర్, కార్యదర్శులు ఉన్నారు.

జైలులో ఖైదీల భద్రత ముఖ్యమైనది : ఎస్పీ

● జైలులో సెక్యూరిటీ రివ్యూ మీటింగ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా జైలులో సెక్యూరిటీ రివ్యూ మీటింగ్‌ను సోమవారం జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి నిర్వహించారు. ఈ మీటింగ్‌లో జైలు అధికారి పి.అశోక్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ముందుగా జిల్లా ఎస్పీకి పూలబొకేను అందజేసి స్వాగతం పలికిన జైలు ఉన్నతాధికారులు, అనంతరం సబ్ ఇన్స్‌పెక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో ఉన్న బలగాలతో గౌరవ వందనాన్ని అందించి స్వాగతం పలికారు. అనంతరం జైలులో మహిళా ఖైదీలకు, పురుష ఖైదీలకు వేర్వేరు గదులుగా విభజించి ఉన్న కేంద్రాలను పరిశీలించి, వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భోజనశాలను జైలు పరిశుభ్రతను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా సెక్యూరిటీ రివ్యూ మీటింగ్ సందర్భంగా ఖైదీలు కోర్టులకు హాస్పిటల్‌కు వెళ్లే వివిధ సందర్భాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు పెరోల్ రిపోర్ట్‌పై సమీక్ష నిర్వహించారు. హోంగార్డ్స్ పనితీరును పరిశీలించారు. మెరుగైన పనితీరుకు ఈ కోఆర్డినేషన్ మీటింగ్ ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు.

సీఎం గిరివికాసం పనులను వేగవంతం చేయాలి

● ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సీఎం గిరివికాసం పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో సీఎం గిరివికాసం, టీఎస్-ఐపాస్, ఆయిల్ ఫామ్ వంటి పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రజలు లాభదాయక వ్యవసాయ పంటలను సాగు చేసి ఆర్థిక అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం సీఎం గిరివికాసం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 460 యూనిట్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. త్వరితగతిన పనులను పూర్తి చేసి గిరిజన లబ్దిదారులకు బోరు బావులు, విద్యుత్ మోటార్లను అందించాలని సూచించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలనీ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతాలలోని 600 హ్యాబిటేషన్‌లకు 3ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా టీఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగు



చేసేలా ఉద్యానవన శాఖ అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.నటరాజ్, ఆర్డీఓ స్రవంతి, అదనపు డీఆర్డీఓ రాథోడ్ రవీందర్, విద్యుత్‌శాఖ డీఈ సుభాష్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముగ్గురు కలప దొంగల అరెస్ట్

● వివరాలు వెల్లడించిన అడిషనల్ ఎస్పీ



నవతెలంగాణ-ముధోల్

మండల కేంద్రంలోని శివారులో మూడు రోజుల కింద మధుకర్ అనే రైతుకు చెందిన వ్యవసాయ చేనులో టేకు కలపను దొంగతనం చేసిన ముగ్గురు దొంగలను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు భైంసా అడిషనల్ ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. ముధోల్ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ముధోల్‌కు చెందిన కోనుపాక్ మధుకర్ అనే రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో 20 సంవత్సరాల కింద పెట్టిన టేకు కలప చెట్లను శుక్రవారం అర్ధరాత్రి బులోరా వాహనంలో వచ్చి దొంగలు టేకు చెట్లను నరుకుతున్నారు. ఈ విషయం గమనించిన గ్రామస్తులు సంబందిత రైతు మధుకర్‌కు సమాచారం ఇవ్వడంతో వెంటనే రైతు ముధోల్ ఎస్సైకి సమాచారం అందించారు. ఎస్సై తన సిబ్బందితో అర్ధరాత్రి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. టేకు చెట్లను నరుకుతున్న నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎస్‌కే గౌస్, ఫిరోజ్, సాజిద్‌లు పట్టుబడగా జావిద్, అఫ్రోజ్, మహబూబ్, బాసిద్‌లు నలుగురు దొంగలు పరారీలోను ఉన్నారని వారిని త్వరలో పట్టుకుంటామని ఆయన తెలిపారు. పట్టుబడిన దొంగలను రిమాండ్‌కు తరలిస్తున్నట్టు పేర్కొన్నారు. గత నెలలో 26న కూడా దొంగలు ఈ వ్యవసాయ చేను నుంచి టేకు దుంగలు నరికి ఎత్తుకెళ్లారని రైతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయ్యిందని, మళ్లి శుక్రవారం టేకు చెట్లు నరికిదుంగలు ఎత్తుకెళ్లే సమయంలో ముధోల్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నారని అడిషనల్ ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సాయికిరణ్‌కు, సీఐ వినోద్‌రెడ్డికి పోలీసు సిబ్బందికి, అడిషనల్ ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ వినోద్‌రెడ్డి, ఎస్సైలు సాయికిరణ్, మోహన్‌రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారులు స్పందించాలి

నవతెలంగాణ- సిర్పూర్(టి)



వ్యవసాయ సహకార బ్యాంక్ గిడ్డంగి వద్ద విద్యుత్ తీగలు క్రిందికి వేలాడుతున్నాయి. దీంతో ఎరువుల కోసం వచ్చే రైతులు భయాందోళనకు గురవుతూ యూరియా డిఏపి తదితర వాటిని వాహనాలలో తీసుకెళ్తున్నారు. అలాగే ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందించే ఎరువుల సంచులను గిడ్డంగికి లారీల ద్వారా తీసుకువస్తారు. వీటిని హమాలి కార్మికులు భయపడుతూ కిందికి దింపుతున్నారు. ఈ విషయంపై సహకార బ్యాంకు సీఈఓ రాకేష్‌ను వివరణ కోరగా విద్యుత్ శాఖ సిబ్బందికి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతు చేయించాలని రైతులు కోరుతున్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-హాజీపూర్



మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన నాలుగు కుటుంబాలకు సోమవారం ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పుస్కూరి రామ్మోహన్ రావు పుస్కూర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. నంనూర్‌లోని బేర రామన్న, చందనాపూర్‌లోని దేవి రాజయ్య, గుడిపేట్‌లో రామిల్ల బుచ్చయ్య, మత్స్యకారుడు కంకనాల బుమయ్యలు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ శ్రీనివాస్‌రావు, దొమ్మటి సత్తయ్య, బొడ్డు శంకర్, బొడ్డు తిరుపతి, సింగతి మురళి పాల్గొన్నారు.

తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

- కాంగ్రెస్‌ను నమ్మి రైతులు మోసపోవద్దు
- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్



నవతెలంగాణ-జన్నారం

తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పొన్కల్ రైతు వేదికలో నిర్వహించిన రైతు సమావేశంలో ఆమె మాట్లాడారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అందిస్తూ దేశంలోనే, ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, వృద్ధాప్య పెన్షన్లు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. దళితులకు దళిత భందు, బీసీలకు రూ.లక్ష ఆర్థిక సాయం, ఇలా అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పూనుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలంటే వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌ను మరోసారి సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు గుర్రం రాజారాంరెడ్డి సులువ జనార్ధన్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, స్థానిక సర్పంచ్ జక్కు భూమేష్, కోఆప్షన్ సభ్యులు మున్వార్ అలీ ఖాన్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మమ్మద్ రియాజుద్దీన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ముత్యం సతీష్, శ్రీపతి బుచ్చన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోట్ల రాజేష్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి భరత్ కుమార్, శ్రీనివాస్ గౌడ్ జంగం రవి, బీవీఎస్ నాయక్, మల్క లక్ష్మణ్ పాల్గొన్నారు.,

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రైతుల అవసరానికి సరిపడా ఎరువులు పంపిణీ చేయనున్నట్లు రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవలక్ష్మి అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేసే ఎరువులను జిల్లా కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయం గోదాము వద్ద జడ్పీటీసీ నాగేశ్వరరావు, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్‌తో కలిసి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు ఇబ్బంది పడకుండా చూడడమే లక్ష్యమన్నారు. ఎరువులను సరైన సమయంలో తీసుకొని సద్వినియోగం చేసుకోవాని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుంకరమంగా పెంటయ్య, సర్పంచులు బూసి భీమేష్, శ్రీనివాస్, నాయకులు నిస్సార్ అహ్మద్, అహమద్ పాల్గొన్నారు.

'బాగున్న రోడ్డును పాడు చేశారు'

నవతెలంగాణ-కోటపల్లి



మండలంలోని ఏదుల బంధం తుంతుంగా వాగు దగ్గర అడవిలోని రోడ్డును బీఆర్ఎస్ నాయకులు తవ్వి పాడు చేశారు. గత సంవత్సరం భారీ వర్షాలకు రోడ్డు పాడై తెగి పోగా ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాలతో రోడ్డును బాగు చేశారు. దీంతో రాకపోకలు సజావుగా సాగాయి ఎంత వర్షాలు పడిన రాకపోకలకు మాత్రం ఎలాంటి ఆటంకం ఉండేది కాదు. కానీ ఇటీవల బీఆర్ఎస్ నాయకులు చక్కగా ఉన్న రోడ్డును జేసీబీతో తవ్వి బోన్లు వేసి పాడు చేశారు. అటువైపుగా ఉన్న గ్రామాలు ఎదుల బంధం, సిర్స, రొయ్యలపల్లి, ఆలుగమ, జనగామ, సూపాక, వెంచపల్లి నందరంపల్లి, గ్రామాలకు ఎరువు వాహనాలు, లారీలు, బస్సులు రావడానికి వీరు లేకుండా చిన్న వాహనం కూడా మట్టిలో కురుక్కుపోయెల రోడ్డు తయారైంది. దీంతో అటువైపుగా ఉన్న ప్రజలు చెన్నూరు పట్టణం నుంచి ఏరువు బస్తాలు తీసుకొస్తే రోడ్డుకు ఇవతలి పక్క నుంచి అవతలి పక్కకు మోస్తూ అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. బాగు చేయకపోయినా పర్లేదు కానీ బాగు చేసిన దానిని పాడు చేయడమేంటని బీఆర్ఎస్ నాయకులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

పాఠశాలలో సేవ్ మణిపూర్ కార్యక్రమం

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్టాఫ్ వైలెన్స్ సేవ్ మణిపూర్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అక్కడి అల్లర్ల గురించి తెలియజేసినట్టు కొమురంభీం జిల్లా సహ కార్యదర్శి సాయికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలపై జరుగుతున్న దాడులపై రానున్న రోజుల్లో అలాంటి దాడులు జరుగకుండా కట్టడి చేసేలా విద్యార్థుల్లో స్ఫూర్తి నింపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నితిన్, జిల్లా కమిటీ సభ్యుడు శ్రీశైలం, ఎస్ఎఫ్ఐ నాయకుడు బానోత్ సాయికిరణ్, ఆజ్మీర ప్రవీన్, సతీష్, హరీష్ పాల్గొన్నారు.

చెట్లు నరికిన వ్యక్తి బైండోవర్

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన పానగంటి శ్రీనివాస్ అనే వ్యక్తి అక్రమంగా చెట్లను నరుకుతూ, వన్యప్రాణులను వేటాడుతున్నాడని అతనిని సోమవారం తహసీల్దార్ ఇట్యాల కిషన్, ఎఫ్ఎస్ఓ శివకుమార్ తెలిపారు. అక్రమంగా చెట్లను నరికిన వన్యప్రాణులను వేటాడిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణ ప్రజలు ఆన్లైన్, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఎస్సై బి.అశోక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు కొత్త తరహాలో ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మీ విద్యుత్ బిల్లులు కట్టనందున మీ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, తదుపరి విచారణ కోసం మా ఆఫీస్ నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించగలరని, ఇలాంటి మోసపూరిత మెసేజ్‌లు పంపుతున్నారు. నెంబర్‌కు ఫోన్ చేయగానే వారు మీ పూర్తి వివరాలు తెలుసుకొని మీ ఖాతాలోని డబ్బులను ఖాళీ చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పట్టణ ప్రజలు, వ్యాపారులు, ముఖ్యంగా యువత అబద్దపు మెసేజ్‌లను నమ్మి మోసపోకూడదని అన్నారు.

మణిపూర్ నిందితులకు ఉరి శిక్ష వేయాలి

- గోండ్వానా గణతంత్ర పార్టీ జాతీయ అధ్యక్షుడు సిడాం అర్జు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మణిపూర్ రాష్ట్రంలో మహిళను వివస్త్రను చేసి నడిరోడ్డుపై ఊరేగించి అవమానించిన నిందితులకు ఉరిశిక్ష వేయాలని గోండ్వానా గణతంత్ర పార్టీ జాతీయ అధ్యక్షుడు సిడాం అర్జు డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనతో పాటు దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్‌తో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో పెద్ద మొత్తంలో అల్లర్లు చేలరేగుతున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. అల్లర్లలో భాగంగా మహిళను వివస్త్రను చేసి రోడ్డుపై ఊరేగించడంతో పాటు వీడియోలు తీసి వైరల్ చేయడం క్షమించరాని నేరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులకు ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. ఒంగోలులో దళిత యువకుడ్ని చితకబాది నోట్లో మూత్రం పోసిన వ్యక్తులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా దాడులు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు, కేంద్ర ప్రభుత్వం ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని లేదంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కేశవ్, రేగుంట సాగర్, పెందురి సుధాకర్, జంగంపల్లి శేఖర్ విమల భాయ్, జ్ఞానేశ్వర్, సందీప్, గోవర్ధన్, భీమ్రావు, దేవయ్య, బాబురావు, సురేష్, రామచందర్, సంతోష్, బాలేష్, నాగేష్, శ్యామ్ రావు పాల్గొన్నారు.



కెరమెరిలో

కెరమెరి : లిమణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ మహిళలపై అత్యాచారానికి పాల్పడిన నిందితులకు ఉరిశిక్ష వేయాలని తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు కోవ విజయ్, ప్రధాన కార్యదర్శి ఇందిర అన్నారు. సోమవారం మండలంలోని ఝరి గ్రామంలో సంఘ నాయకులతో కలిసి మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ మహిళలకు రక్షణ కరువైందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆదివాసీ మహిళ, ప్రజలకు రక్షణ కల్పించాలన్నారు. ఆదివాసీల హక్కులను, రాజ్యాంగం ప్రకారం అమలు చేసి వారి రక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసకాండను అదుపులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు బాధిరావు, అడ చిన్ను పాల్గొన్నారు.

చెవిలో పూలతో జీపీ కార్మికుల నిరసన



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సమస్యల పరిష్కారం కోసం గత 19 రోజులుగా కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు సోమవారం చెవిలో పూలు పెట్టుకున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం మొదట సమ్మె విరమించమని తర్వాత చర్చలు చేస్తామని చెప్పడం చెవిలో పూలు పెట్టినట్లే ఉందన్నారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం స్పందించే వరకు సమ్మె కొనసాగుతుందని తేల్చి చెప్పారు. భవిష్యత్తులో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శంకర్, మాట్ల రాజు, మహేశ్వర్, నగేష్, సమ్మయ్య, సాబీర్, సుగుణ భాయి పాల్గొన్నారు.

జన్నారం : తమ సమస్యలను పరిష్కరించాలని జీపీ కార్మికులు సోమవారం ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖ శ్యాం నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు రాజమౌళి ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడుతూ గత 19 రోజులుగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విన్నవించాలని రేఖానయక్‌ను కోరారు.

కాసిపేట : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాసిపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జీపీ కార్మికులు చేస్తున్న సమ్మె కొనసాగుతుంది. సోమవారం 19వ రోజులుకు చేరుకుంది. తమ హక్కుల కోసం సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి, వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సంఘం నాయకులు సిలోజ్ మురళి, దాసరి రాజన్న పాల్గొన్నారు.

కెరమెరి : జీపీ కార్మికుల పట్ల ప్రభుత్వం చులకన భావం తగదని బీఎస్పీ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ కనక ప్రభాకర్ అన్నారు. మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేస్తున్న నిరవధిక దీక్షకు సోమవారం ఆయన సంగీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడి జీపీ కార్మికుల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్ష కార్యక్రమంలో మల్లేష్, పోశం, పొర్ల స్వామి, రవి పాల్గొన్నారు.



కాసిపేటలో..

పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలి

- పీఆర్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడే ప్రకాష్



నవతెలంగాణ-కెరమెరి

పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడే ప్రకాష్ అన్నారు. 2023 సంబంధించిన పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు వారోత్సవాలల సందర్భంగా సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్సీ కమిటీ వేసి వెంటనే ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య కార్డులను అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో చెల్లుబాటు అయ్యేలా అదేశాలివ్వాలని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లుల, బకాయిలను త్వరగా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు భరత్‌రావు, ప్రధాన కార్యదర్శి లేవన్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, మండల మహిళ కార్యదర్శి విమల, కార్యదర్శి విలాస్, మహిళా ఉపాధ్యాయులు, సీనియర్ కార్యకర్తలు మౌనిక, దివ్య, గంగాసాగర్, సంతోష్, ప్రవీణ్ కుమార్, సురేష్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్ : ఉద్యోగ ఉపాధ్యాయులకు 1 జులై 2023 నుండి రావలసిన వేతన సవరణకై వెంటనే వేతన సవరణ కమిటీ(పీఆర్సీ)ని నియమించాలని పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం రాస్పల్లి జడ్పీఎస్ఎస్, గజ్జిగూడ పాఠశాలల్లో పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ పీఆర్సీ కమిటీ నియామకం చేసి, మధ్యంతర భృతి 25 శాతాన్ని 1 జులై నుండి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంతు, ఇందారపు ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి పత్తిపాక శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి వీఆర్ఏల పాలాభిషేకం



నవతెలంగాణ-బెజ్జూర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వీఆర్ఏ వ్యవస్థను పూర్తిగా రద్దు చేసి విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లను వివిధ శాఖల్లో బదిలీ చేస్తూ జీఓ జారీ చేసినందుకు రాష్ట్ర వీఆర్ఏల సంఘం పిలుపు మేరకు మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మండల వీఆర్ఏలు సీఎం కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు కామెర ప్రకాష్ మాట్లాడుతూ మంత్రుల సబ్ కమిటీ సిఫారసు మేరకు నిబంధనలను అనుసరించి వీఆర్ఏలను ఇతర శాఖలో సర్దుబాటు చేస్తూ వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా నియామకం చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలపడం చాలా సంతోషకరమని, అలాగే 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏలకు, వారి వారసులకు ప్రభుత్వ ఉద్యోగులుగా అవకాశం కల్పిస్తామని ప్రభుత్వం తెలపడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు ప్రకాష్, ప్రసాద్, జావిద్, లింగయ్య, సుధాకర్, సమ్మయ్య పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తూ జీఓ విడుదల కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కోనప్ప చిత్రపటాలకు మండలంలోని వీఆర్ఏలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏలు కమలార్, బాపు, పద్మ, బండు, నారాయణ పాల్గొన్నారు.

దహెగాం : మండలకేంద్రంలోని వీఆర్ఏలు సోమవారం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలను క్రమబద్ధీకరించినందుకు గాను కృతజ్ఞతలు తెలియజేశారు. వీఆర్ఏల పేస్కేల్ విడుదల చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుమ్మరి సాయికుమార్, జిల్లా కోకన్వీనర్ వసంత్, మారుతి, నాయకులు విజయ్, కళావతి, సాగం పాల్గొన్నారు.

కెరమెరికి చేరుకున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర



నవతెలంగాణ-కెరమెరి

టీఎస్ సీపీఎస్ ఈయూ ఆధ్వర్యంలో ఈ నెల 16న జోగులాంబ జిల్లా అలంపూర్‌లో ప్రారంభించిన పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్ర సోమవారం కెరమెరికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ ఉద్యోగులను పారిశ్రామిక వేత్తలకు పెట్టుబడిదారులుగా మార్చి వృధ్యాప్య పింఛన్‌ను, భవిష్యత్తును దళారి చేతిలో పెట్టిన ఈ దళారి పెన్షన్ విధానాన్ని అంతమొందించాలనే సంకల్పంతోనే యాత్ర మొదలు పెట్టినట్లు తెలిపారు. నేడు అంతిమంగా 'అభి నహితో కబీ నహి' అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రతి కుంటుంబానికి సామాజిక భద్రత కల్గిన పాత పెన్షన్ అమలు కోసం పోరాటం విశ్రమించొద్దని సూచించారు. ఈ నెల 31న ఈ యాత్రను మిగించనున్నట్లు తెలిపారు. అంతకుముందు పీఆర్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడే ప్రకాష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పీఆర్టీయూటీఎస్ తరపున శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధన్‌రాజ్, అజయ్, విమల, విలాస్, మౌనిక, భరత్ రావు, ఎలెవన్ కుమార్ పాల్గొన్నారు.

జీఓ 58, 59 లబ్దిదారుల వివరాల సేకరణ



నవతెలంగాణ-జైపూర్

ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న వారి ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం ప్రవేశ పెట్టిన జీఓ 58, 59 లబ్దిదారుల వివరాలు సేకరిస్తున్నామని, అర్హులైన వారు సర్వే అధికారులకు పూర్తి సమాచారం ఇచ్చి సహకరించాలని తహసీల్దార్ మోహన్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన వారు జీఓ 58 ద్వార 67 మంది, జీఓ 59 ద్వార 404 మంది భూముల క్రమబద్దీకరించడం కోసం ధరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇద్దరు డిప్యూటీ తహసీల్దార్లు, ఇద్దరు రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు, ఒక సర్వేయర్‌ను నియమించామని ఆ బృందానికి పశుసంవర్ధక శాఖ మంచిర్యాల ఏడీ రమేష్ ప్రాతినిధ్యం వహిస్తూ వివరాలు సేకరిస్తున్నారని పేర్కొన్నారు. భూమి క్రమబద్దీకరణ కోసం ధరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఎంత విస్తీర్ణంలో ఉంది, సర్వే నెంబర్ ఏరియాతో కూడిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఇందారం, టేకుమట్ల, గంగపల్లి గ్రామాల్లో సర్వే పూర్తి చేసి ప్రస్తుతం షెట్‌పల్లి గ్రామంలో సర్వే కొనసాగుతున్నట్లు తెలిపారు.

పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ-తాందూర్



వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంచాయితీలలో పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని బెల్లంపల్లి డివిజనల్ పంచాయితీ అధికారి ఫణింధర రావు సూచించారు. సోమవారం మండలంలోని రాజీవ్ నగర్, తాండూర్ గ్రామపంచాయతీ వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పనులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్య బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. పంచాయతీ అధికారులు గ్రామాల్లో నీరు నిలవకుండా చూడాలన్నారు. తరచూ డ్రై డేలు పాటిస్తూ ప్రతిరోజు చెత్త సేకరణ చేయాలని తెలిపారు. వాడల్లో క్రమం తప్పకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు గ్రామస్తులు వ్యాపార సముదాయాల వారు సహకరించాలని ఆయన కోరారు. పంచాయితీ కార్మికులు సమ్మెలో వున్నందున ఇతర కూలీలతో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎం.సత్యనారాయణ, రాజీవ్‌నగర్ సర్పంచ్ క్రిస్టఫర్, తాండూరు పంచాయతీ కార్యదర్శి తపాస్ కుమార్ పాల్గొన్నారు.

కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టిన కార్గో బస్సు

నవతెలంగాణ-జన్నారం

మండలం రాంపూర్ గ్రామంలో సోమవారం అంగన్వాడీ కేంద్రాల్లో సరుకులు వేయడానికి వెళ్లిన ఆర్టీసీ కార్గో బస్సుకు పెను ప్రమాదం నుంచి బయటపడింది. రాంపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయం మూలమలుపు వద్ద విద్యుత్ స్తంభాన్ని కార్గో బస్సు ఢీకొట్టడంతో విద్యుత్ స్తంభం విరిగి బస్సుపై పడింది. అదే సమయంలో విద్యుత్ పోవడంతో వారికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

కేజీవీల్స్ ట్రాక్టర్లు రోడ్లపై నడిపితే చర్యలు

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

రోడ్లపై ట్రాక్టర్లు కేజీవీల్స్ వేసుకొని తిరుగుతూ ప్రభుత్వ ఆస్తులైన రోడ్లను ధ్వంసం చేస్తే జరిమానా విధించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సరిత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ట్రాక్టర్ యజమానులు సాధారణ ట్రాక్టర్లతోనే పొలాల వద్దకువెళ్లి తర్వాత కేజీవీల్స్ తెప్పించుకోవాలని, నిబంధనలు పాటిస్తూ రోడ్ల సంరక్షణకు సహకరించాలని కోరారు.

జన్నారంలో కుక్కలకు వింత వ్యాధి

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని పలు గ్రామాల్లో కుక్కలు వింత వ్యాధికి గురవుతున్నాయి. వాటిని చూసిన ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. వింత వ్యాధికి గురైన కుక్కలు ప్రజల మధ్యలో తిరగడంతో ఆ వ్యాధి ప్రజలకు సోకుతుందేమో అని భయాందోళనలకు గురవుతున్నారు. పంచాయితీ అధికారులు స్పందించి ఆ కుక్కలను నియంత్రించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యుత్ స్తంభం ఎక్కి యువకుడి హల్‌చల్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మద్యం మత్తులో ఓ యువకుడు హల్‌చల్ చేసిన ఘటన సోమవారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. మావల ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కేఆర్‌కే కాలనీకి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ప్రవీణ్ భార్యతో గొడవ కారణంగా మద్యం మత్తులో ఆత్మహత్య చేసుకునేందుకు కాలనీలో ఉన్న విద్యుత్ స్తంభంపైకి ఎక్కాడు. గమనించిన స్థానికులు వెంటనె కరెంట్ సరఫరాను నిలిపివేశారు. దీంతో స్తంభంపై ఉన్న ప్రవీణ్ కాసేపు విన్యాసాలు చేశాడు. విద్యుత్ తీగలను తగలగా కరెంటు లేకపోవడంతో పైనుండి ఒక్కసారిగా కింద పడ్డాడు. గాయపడ్డ ప్రవీణ్‌ను స్థానికులు ఆటోలో రిమ్స్‌కు తరలించారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-బోథ్

మండలంలోని సాకెర గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ సుశీల్‌రెడ్డి సోమవారం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనాలను అందించాలని సూచించారు. అలాగే గుడ్లు పండ్లు పంపిణీ చేయాలని అన్నారు. అనంతరం గ్రామంలోని నర్సరీ మొక్కలు డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనుసూయ, పంచాయతీ కార్యదర్శి రవీందర్, ఉప సర్పంచ్, నాయకులు రమేష్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఆర్టీసీ ఆర్‌ఎం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌గా పి.సోలోమన్ సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. పట్టణంలోని ఆర్‌ఎం కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించగా సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి పరిచయం చేసుకున్నారు. ఇక్కడ ఆర్‌ఎంగా పని చేసిన జానీరెడ్డిని నిజామాబాద్‌కు బదిలీ చేశారు. 2022 డిసెంబర్ నెలలో బాధ్యతలు స్వీకరించిన జానీరెడ్డి దాదాపు 7 నెలల పాటు ఇక్కడ పని చేశారు. తాజాగా ఆయన స్థానంలో హైదరాబాద్ బస్ భవన్ నుంచి సోలోమన్ బదిలీపై వచ్చారు. కార్మిక సమస్యల పరిష్కారంతో పాటు ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చే చర్యలు తీసుకుంటామని నూతన ఆర్‌ఎం పేర్కొన్నారు.

8వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా నిరసన వ్యక్తం చేస్తూ వంటావార్పులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోథ్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రం నుంచి తరలి వెళ్లిన కార్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తహసీల్దార్ నూతన భవనంతో పాటు ఆయా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు టిసాక్స్ ఉద్యోగుల వినతి

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఎయిడ్స్ నియంత్రణ కేంద్రాల మూసివేత నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ టిసాక్స్ ఉద్యోగులు సోమవారం ఎమ్మెల్యే రేఖానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. పేదలకు అందుతున్న ఎయిడ్స్ వైద్య సేవలను విస్తరించాల్సి ఉండగా దానికి భిన్నంగా హేతుబద్దీకరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 40 ఎయిడ్స్ నియంత్రణ కేంద్రాలను మూసివేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ సాజిద్ అలీ, కాంట్రాక్టు ఉద్యోగులు, టెక్నీషియన్లు పోలంపల్లి సురేష్, శెట్టి శైలజ, విజయ్, వేణు ఉన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వోద్దు

నవతెలంగాణ-దస్తురాబాద్

మండల కేంద్రంలోని కొత్తగూడెంలో సోమవారం యువకులకు పోలీసుల ఆధ్వర్యంలో వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వాహన ధృవపత్రాలు కలిగి ఉండాలని అన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. రోడ్డు నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు. ఇచ్చినట్లయితే వాహన యజమానులపై కేసు నమోదు అవుతుందని పోలీసులు తెలిపారు. ఇందులో హెడ్ కానిస్టేబుల్ సాజిద్, లక్ష్మణ్ నాయక్, పీసీలు రామగిరి వెంకటేష్, రవి ఉన్నారు.

అంటూ వ్యాధి నిర్మూలనకు చర్యలు

నవతెలంగాణ-బోథ్

మండలంలోని పాట్నాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి స్థానిక సర్పంచ్ పంద్రం సుగుణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు మహిళా సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అలాగే వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తేనే అంటువ్యాధుల నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. గ్రామపంచాయతీలోని సంఘం సభ్యులు అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కావాలని సూచించారు. సమావేశంలో వీఓ పరిధిలోని ఆయా సంఘాల అధ్యక్షులు, సీసీ, గంగాధర్, సెక్రటరీ మితున్, సీఏలు శ్రీనివాస్, ఆశ, యశోద, మహిళలు పాల్గొన్నారు.

6న కాగజ్‌నగర్‌లో సీఐటీయూ ప్రథమ మహాసభలు

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్

నవతెలంగాణ - రెబ్బెన

ఆగస్టు 6న కాగజ్‌నగర్ పట్టణంలోని సంతోష్ ఫంక్షన్‌హాల్లో సీఐటీయూ జిల్లా ప్రథమ మహాసభలు నిర్వహిస్తున్నామని, దీనికి జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కుల రక్షణ కోసం సీఐటీయూ అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ కార్మిక హక్కులను కాపాడుకోవడానికి దేశవ్యాప్త సమ్మెలు, కలెక్టరేట్ల ముట్టడి, మహాధర్నాలు నిర్వహించి కార్మికులకు అండగా నిలిచామన్నారు. భవిష్యత్తులో కార్మికుల హక్కుల సాధనకు జిల్లా వ్యాప్తంగా బలమైన ఉద్యమాలను రూపొందిస్తామన్నారు. విలేకరుల సమావేశంలో కాంట్రాక్టు కార్మికుల సంఘం ఉపాధ్యక్షుడు ఎ.ఓదెలు, మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి మాయ, ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు అనిత పాల్గొన్నారు.



రోడ్డు కోసం అసెంబ్లీ ఎన్నికలు బహిష్కరిస్తాం

- ఐటీడీఏ పీఓకు కుండిషేక్‌గూడ గ్రామస్తుల వినతి



నవతెలంగాణ-నార్నూర్

రోడ్డు కోసం అసెంబ్లీ ఎన్నికలు బహిష్కరిస్తామని సోమవారం కుండిషేక్‌గూడ గ్రామస్తులు సోమవారం ఐటీడీఏ పీఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు కోసం గత రెండేండ్లుగా వివిధ రూపాల్లో పోరాడుతున్నా సౌకర్యాలు కల్పించడం లేదని వాపోయారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరిస్తామని అన్నారు. ఇదే విషయమై గ్రామస్తులు తీర్మానించుకున్న తీర్మానాన్ని ఈ రోజు ఐటీడీఏ పీఓకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకుడు భీంరావు మాట్లాడుతూ మా గ్రామం ఏర్పడి 70 ఏండ్లు గడుస్తుందని, మాతాతల కాలం రోడ్డు లేకుండానే గడిచి పోయిందని అన్నారు. మా కాలం కూడా రోడ్డు లేకుండానే గడిచి పోయేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు ఏండ్లుగా రోడ్డు కోసం పోరాడుతున్నామని అన్నారు. కలెక్టర్ కార్యాలయం ముందు 9 రోజులు పిల్లా పాపలతో గ్రామాన్ని వదిలిపెట్టి పోరాడామని, కానీ ఇంకా సమస్య పరిస్కారం కాలేదని అన్నారు. ఆనాడు రోడ్డు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన అధికారులు మాట మార్చారని అన్నారు. పీఓను కలువగా అది ఫారెస్ట్ ఏరియా అని రోడ్డు మంజూరుకు ఢిల్లీ నుంచి అనుమతి రావాలని అంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. మా ఓట్లు కావాల్సి వచ్చినప్పుడు నాయకులు మా గ్రామానికి వస్తున్నారని అన్నారు. అనంతరం మమ్మల్ని విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికలని బహిష్కరించాలని మా గ్రామస్తులందరం నిర్ణయించుకున్నామని అయన తెలిపారు. పీఓను కలిసిన వారిలో ఆయనతో పాటు గ్రామస్తులు ఉన్నారు.

హెల్మెట్‌లు ధరించి కార్యాలయంలోకి...

- రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలో రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు హెల్మెట్ ధరించి, శిథిలావస్థలో ఉన్న తహసీల్దార్ కార్యాలయంలోకి సోమవారం వెళ్లి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యాలయాన్ని కూల్చివేసి నూతన హంగులతో ఆధునిక శాస్త్ర సాంకేతికతను ఉపయోగించి, నూతన భవనాన్ని నిర్మించాలని అన్నారు. తాలూకా ప్రధాన కేంద్రమైనప్పటికీ నుంచి ఇప్పటివరకు లక్షల సంఖ్యలో ప్రజల రెవెన్యూ రికార్డు లు ఈ కార్యాలయంలోనే ఉన్నాయని అన్నారు. కార్యాలయం ఎప్పుడో నిజాం కాలంలో నిర్మించిందని పూర్తిగా శిథిలావస్థకు చేరి, ఎప్పుడు పై పెచ్చులు ఊడి ఎవరిమీద పడుతుందో తెలియని భయంకర పరిస్థితులు ఉన్నాయని అన్నారు. దీంతో ఇక్కడికి వస్తున్న ప్రజలు, ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు కూడా ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకొని ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇకనైనా ఇక్కడున్న ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం రూ.5 కోట్లతో నూతన కార్యాలయాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.



ఇతర పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-తాంసి

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇతర పార్టీలు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. సోమవారం భీంపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఏడీసీసీ బ్యాంక్‌తో పాటు తాంసి మండలంలోని గొట్కురి గ్రామంలో సవారీ బంగ్లాను డీసీసీబి చైర్మెన్ అడ్డి భోజరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం అర్లి(టి)లో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాల బాధిత కుటుంబాలను పరామర్శించి అధైర్య పడవద్దని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని అన్నారు. అనంతరం అయా గ్రామాల్లో ఎర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను రాజును చేయాలని ధృఢ సంకల్పంతో రైతులకు బ్యాంకుల్లో అన్ని రకాల రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులు పండించిన పంటలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పంటలను కొనుగోలు చేయడంతో పాటు ఎరువులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు. భీంపూర్ మండలం ఏర్పాటైన తరువాత ఇక్కడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింబాజీ, జెడ్పీటీసీ సుధాకర్, ఎంపీపీ రత్న ప్రభ సంతోష్, మంజుల శ్రీధర్‌రెడ్డి, డీసీసీబీ సీఈఓ శ్రీధర్‌రెడ్డి, కన్వీనర్లు నాగయ్య, అరుణ్ కుమార్, డైరెక్టర్లు అశోక్‌రెడ్డి, బుజ్జన్న మహేందర్, మండల నాయకులు ధనుంజయ్, గోవర్ధన్ యాదవ్, అనిల్ పాల్గొన్నారు.

హక్కుల సాధన కోసం కలిసి పోరాడుదాం



జైనూర్: హక్కుల సాధనకు అందరు కలిసికట్టుగా పోరాడుదామని ఉపాధ్యాయ సంఘాల టీఎస్‌సీపీఎస్‌ఈయు రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ అన్నారు. ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సంకల్ప యాత్ర సోమవారం జైనూర్‌కు చేరింది. కాలేజ్‌గూడ నుండి ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కుమురం భీం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు పాత పెన్షన్ పథకం కోసం పోరాడుతామన్నారు. పోరాటానికి కలిసికట్టుగా ముందుకెళ్దామని పిలుపునిచ్చారు. ఆగస్టు 12న హైదరాబాద్‌లో నిర్వహించనున్న అబీ నహీతో కబీ నహీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లాల వారీగా బస్సు యాత్ర ద్వారా అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయు నాయకులు జాదవ్ శ్రీకాంత్, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనక వెంకటేశ్వర్‌రావు, టీఎస్‌యూటీపీ సంఘం నాయకుడు కొట్నాక మోపత్‌రావు, పీఆర్‌టీయూ నాయకులు విమల, ఉద్యోగస్తులు బారిక్‌రావు, జ్యోతి, మధు, మహేష్, మనోహర్ పాల్గొన్నారు.

గిరిజనులకు చట్టాలపై అవగాహన

బోథ్: మండలంలోని కరత్వాడా, గ్రామపంచాయతీ పరిధిలోని జీడిపల్లి, టివిటి, గ్రామాలలో న్యాయ సేవాధికార సంస్థ బోథ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సెక్రటరీ పంద్రంశంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు మారుతున్నా కాలానికి అనుగుణంగా చట్టాల గురించి అవగాహన కల్పించారు. అలాగే మోటారు వెహికల్ చట్టం డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధృవపత్రాలు, ఇన్సూరెన్స్ తప్పకుండ ఉండేలా చూడాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించి వాహనాలను నడుపాలని అన్నారు. కార్యక్రమంలో కోర్టు పీసీ విజయ్, ఉపాధ్యాయులు సంజీవ్, ఆడేం యాదవ్ రావ్, అంగన్‌వాడీ లలిత, ఎఫ్ఏ మండాడి రాము, కోర్టు సిబ్బంది స్రవంతి, సంగీత, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కురిసిన వర్షాల నేపథ్యంలో వ్యవసాయక్షేత్రాల్లోకి వరదనీరు చేరి పంటలను ముంచెత్తాయని, నష్టపోయిన పంటలను అంచనా వేసి పరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అల్లూరి రాజారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతుల పక్షాన మాట్లాడారు. గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెన్‌గంగా వరద ఉధృతికి జైనథ్, బేల, భీంపూర్, తాంసి మండలాల పరిధిలోని అనేక గ్రామాలు నీటమునిగాయని, పలువురు నిరాశ్రయులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం తక్షణమే రంగంలోకి దిగి సర్వే చేపట్టాలని అన్నారు.

రైతులకు లాభాలను పెంచుకోవడంలో సహాయపడుతున్న గోద్రెజ్ ఆగ్రోవెట్ పీవైఎన్‌పి

నవతెలంగాణ-ఆదిలాబాద్

గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ కంపెనీ పీవైఎస్‌పి బ్రాండ్ ఉత్పత్తులు పత్తి రైతులకు ఎకరాకు అయ్యే సాగు ఖర్చును గణనీయంగా తగ్గించడంలో సహాయపడతాయని పేర్కొంది. ఈసందర్భంగా జీఏవీఎల్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్, సీఈఓ రాజవేలు ఎన్ కె మాట్లాడుతూ... జీఏవీఎల్ వద్ద తాము పర్యావరణ అనుకూల పత్తి ఉత్పత్తి పద్ధతులను ప్రోత్సహిస్తూ వ్యవసాయ ఉత్పాదకత, లాభదాయకతను మెరుగు పరచడానికి కట్టుబడి ఉన్నామన్నారు. తమ పీవైఎస్‌ఏ బ్రాండ్ ఉత్పత్తులు పత్తి రైతులకు గణనీయంగా ఖర్చును తగ్గిస్తున్నాయన్నారు. తద్వారా వారి ఆర్థిక విజయానికి సహకరించడం తాము గౌరవంగా భావిస్తున్నామన్నారు. భారతీయ రైతుల జీవనోపాధిని పెంచడమే తమ అంతిమ లక్ష్యం కాబట్టి, పీవైఎస్‌ఏ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో కింద కొత్త సాంకేతికతలను పరిచయం చేయడానికి, కొత్త మిశ్రమాలు, సూత్రీకరణలను ఆవిష్కరించడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. పీవైఎస్‌పి బ్రాండ్ విజయానికి 15 సహ-బ్రాండెడ్ కంపెనీలు, బహుళజాతి సంస్థలు, భారతీయ కంపెనీలతో కూడిన వ్యూహాత్మక భాగస్వామ్యం కారణమని చెప్పవచ్చన్నారు. పీవైఎస్‌ఏ బ్రాండింగ్ నాణ్యత నియంత్రణను నిర్ధారిస్తుం దన్నారు.

కాంట్రాక్టు కార్మికుల మహాసభలు



నవతెలంగాణ - రెబ్బెన

ఈ నెల 29 30వ తేదీల్లో కొత్తగూడెంలో జరిగే సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ) ఆరో రాష్ట్ర మహాసభలకు తరలివెళ్లాలని సోమవారం ఛలో కొత్తగూడెం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ఉపాధ్యక్షుడు ఓదెలు మాట్లాడారు. 2022 సెప్టెంబర్ 26న సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందం ప్రకారం నర్సరీ కార్మికులకు కనీస వేతనాలు, సీఎంపీఎఫ్ అమలు చేయాల్సి ఉండగా ఇంతవరకు అమలు చేయకపోవడం బాధాకరమని తెలిపారు. నర్సరీలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు కనీస వసతులు లేవన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు తొమ్మిది సంవత్సరాల నుండి కనీస వేతనాల జీవోలను సవరించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సింగరేణి యాజమాన్యం కార్మికులను శ్రమదోపిడీకి గురి చేస్తున్నాయన్నారు. కోలిండియా అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.1042 ఉండగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు మాత్రం కేవలం రూ.494 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఈ నెల 29, 30న కొత్తగూడెంలో జరిగే సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఆరో రాష్ట్ర మహాసభల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిద్దెంకి సత్తయ్య, మండల నాయకులు చిన్నుబాయి, శారద, అనిత, విజయలక్ష్మి, సాలక్క పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రటానికి పాలాభిషేకం



నవతెలంగాణ - కాసిపేట

తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వీఆర్ఎలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వీఆర్ఎలకు వరమని, అన్ని వర్గాల వారికి న్యాయం చేసే ఘనత సీఎం కేసీఆర్కే ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, వీఆర్ఎల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కున్సోత్ శ్రీనివాస్, జిల్లా కోశాధికారి బొడ్డు కార్తిక్, జారి శ్రీకాంత్, రహీం పాషా, నాతరి రవి, సల్లూరి స్వామి, సునీత, విజయ పాల్గొన్నారు.

తాంసి : వీఆర్ఏలను క్రమబద్దీకరించడంతో పాటు పేస్కేల్ వర్తింపజేస్తామని కేసీఆర్ నిర్ణయించడంతో మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద వీఆర్ఏలు కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏ మండల అధ్యక్షులు గుగ్గిల్ల జీవన్ మాట్లాడుతూ వీఆర్ఏలు ఎన్నో సంవత్సరాలుగా గుర్తింపు లేకుండా చాలీచాలని వేతనాలతో జీవించారని తెలిపారు. క్రమబద్దీకరిస్తూ పేస్కేల్ వర్తింపజేయడంతో తమ కుటుంబాల్లో వెలుగులు నిండాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, వైస్ ఎంపీపీ రఘు, కన్వీనర్ అరుణ్, నాయకులు వెంకటరమణ, రజిని, వీఆర్ఏలు రాఘవేంద్ర, స్వామి, అశోక్, స్వాగత్, కళ్యాణ్ పాల్గొన్నారు.

ఓటు వేయిస్తూ... అవగాహన కల్పిస్తూ..

నవతెలంగాణ-దస్తురాబాద్

మండలంలోని బూత్కూర్, రాంపూర్, పెరిక పల్లి గ్రామాలలో సోమవారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై తహసీల్దార్ లక్ష్మి అవగాహన కల్పించారు. ఎంతో ఓపికతో ఒకొక్కరితో యంత్రాలపై ఓటు వేయిస్తూ వాటి పనితీరును వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక ఓటింగ్ యంత్రాల ద్వారా వేసిన ఓటు చూసుకునే వీలుందన్నారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తారని అన్నారు. 18 ఏండ్లు నిండిన వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. సవరణలు, మార్పులు, చేర్పులు చేస్తారని పేర్కొన్నారు. అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కిషన్, డీటీ తెలంగ్‌రావు, సర్పంచ్‌లు అప్పని ప్రభాకర్, మారాజు పోసవ్వ, రెవెన్యూ సిబ్బంది, బీఎల్వోలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో మహిళ మృతి

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్‌లో సోమవారం విద్యుత్ షాక్‌తో కటకం లక్ష్మీ(48) మృతి చెందినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..లక్ష్మీ తన ఇంట్లో ఇల్లు శుభ్రం చేసే క్రమంలో ఫ్రిజ్ వద్ద తాకడంతో కరెంట్ షాక్‌కు గురైంది. పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. మృతురాలికి భర్త, పిల్లలున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం



నవతెలంగాణ-బేల

భారీ వర్షాల నేపథ్యంలో రైతులు అధైర్యపడవద్దని, కేసీఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. సోమవారంవారం మండలంలోని పెన్‌గంగా నది పరివాహక ప్రాంతంలోని నీటమునిగిన పంటలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. వరదలతో ముంపుకు గురైన మండలంలోని సాంగిడి, బెదోడా, కంగార్‌పూర్, గూడ, మనియార్‌పూర్ గ్రామాలలో తిరుగుతూ పంట పొలాలను పరిశీలించారు. లోతట్టు ప్రాంతమైన బెదోడా గ్రామంలో వరద నీరు చేరిన ఇండ్లను పరిశీలించారు. స్థానిక హనుమాన్, బాజీరావ్ బాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులతో మాట్లాడారు. రైతులు ఇప్పటివరకు పెట్టిన పెట్టుబడి ఖర్చు వివరాలను అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. పెన్‌గంగా పరివాహక ప్రాంతాల్లోని రైతులకు కరెంట్ సౌకర్యం కల్పించాలని, ఒక పంట నష్టం జరిగినా మరో పంట వేసుకునేందుకు ఆస్కారం ఉంటుందని సాంగిడి గ్రామ రైతులు కోరగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. గతంలోనే ఈ ప్రణాళిక ఉందని, వచ్చే ఏడాది నుంచి కరెంట్ సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తామని భరోసా కల్పించారు. భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు అండగా నిలబడతామని అన్నారు. పదెకరాలలోపు రైతులకు అతి త్వరలోనే రైతుబంధు పెట్టుబడి సాయం అందనుందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తారని అన్నారు. నియోజకవర్గంలో దాదాపు ఇరవై వేల ఎకరాల్లో పంట నీట మునిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నామని తెలిపారు. రైతులు ఎటువంటి ఆందోళనకు గురికావొద్దని అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రౌత్ మనోహర్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు రోకండ్ల రమేష్, తహసీల్దార్ సర్వరాజ్, ఎంపీడీఓ మహేందర్ కుమార్, పీఏసీఎస్ చైర్మెన్ బాల్ చందర్, నాయకులు గంభీర్ ఠాక్రే, సతీష్ పవార్, దేవన్న, ఆయ గ్రామల సర్పంచ్‌లు, విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఘర్ బైరక్ నిర్వహించిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తమను క్రమబద్ధీకరించాలని, కనీస వేతన పేస్కేల్‌ను అమలు చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎమ్మెల్యే జోగు రామన్న ఇంటి వద్ద సోమవారం ఘర్ బైరక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఉద్యోగ భద్రతలేక, కనీస వేతనాలు రాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్ అన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే విద్యాశాఖ మంత్రితో ఫోన్ ద్వారా మాట్లాడి ఉద్యోగుల సమస్యను దృష్టికి తీసుకెళ్లారు. న్యాయమైన డిమాండ్ల సాధనకు కృషి చేస్తామని వారు తెలిపారు. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పట్ల సీఎం కేసీఆర్ అనుకూలంగా ఉన్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టు అధ్యాపకులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఏలను క్రమబద్ధీకరించారని గుర్తు చేశారు. అనంతరం ఉద్యోగులందరూ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి తరలివెళ్లి కలెక్టర్ రాహుల్ రాజ్‌కు వినతిప్రతం అందజేశారు.

కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అనురాధ, వర్కింగ్ ప్రెసిడెంట్ దీప్తి, పడాల రవీందర్, మాధవ్, కోశాధికారి ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

28న పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ సంజయ్‌గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ భరద్వాజ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదోతరగతి పాసైన ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 27 లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 28న కళాశాలలో ఉదయం స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ఉంటుందని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ ద్వారా సీట్లు లభించిన అభ్యర్థులు అందరు ఫీజు మొత్తం చెల్లించాలని, వీరికి ఎటువంటి రాయితీ లేదని స్పష్టం చేశారు. పాలిసెట్ పరీక్షలో పాసైన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు 9912342026ను సంప్రదించాలన్నారు.

28న స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-నస్పూర్

2023-24 విద్యా సంవత్సరానికి సీసీసీలోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో మిలిగిన సీట్ల కోసం ఈ నెల 28న తక్షణ ప్రవేశాలు (స్పాట్ అడ్మిషన్స్) నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడ్మిషన్స్‌కు వచ్చే విద్యార్థులు తమ వెంట ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు మూడు సెట్స్ జిరాక్స్ కాపీలు, మూడు కలర్ పాస్ ఫోటోలు, దరఖాస్తుకు జతపరిచి తీసుకురావాలని తెలిపారు. కాలేజీ ఫీజు గూగుల్ పే, ఫోన్ పే ద్వారానే స్వీకరిస్తామన్నారు. ఉదయం 10గంటల వరకే స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని, స్పాట్ అడ్మిషన్‌లో సీటు వచ్చిన వారికి స్కాలర్షిప్ వర్తించదని తెలిపారు. వివరాలకు 9491144168 (అడ్మిషన్ ఇన్చార్జి), 9010222161(కళాశాల), 8790112515(టెక్నికల్) నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

రైతులకు యూరియా పంపిణీ

నవతెలంగాణ - రెబ్బెన



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ప్యాక్స్ చైర్మన్ కార్నాదం సంజీవ్‌కుమార్, వైస్ చైర్మన్ రంగు మహేష్‌గౌడ్ రైతులకు యూరియా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ రైతుల పక్షాన నిలబడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆనంద్, జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి, ఎంపీటీసీ మధునయ్య, ప్యాక్స్ డైరెక్టర్ అజయ్ జైస్వాల్, మోడెం వెంకటేశ్వర్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు జెహీరొద్దీన్, పులికుంట సర్పంచ్ బుర్స పోచమల్లు, ఉప సర్పంచ్ మడ్డి శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ శంకరమ్మ, వార్డుసభ్యులు సీతారాం, ఏఓ మంజుల, సీఈఓ సంతోష్, రైతులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాస్థాయి ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమం సోమవారం పట్టణంలోని వివేకానంద బీఎడ్ కళాశాలలో సోమవారం ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమాలకు జిల్లాలోని 18 మండలాలకు సంబంధించిన మండల రిసోర్స్ పర్సన్స్ హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా డీఈఓ ప్రణీత పాల్గొని, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 24 నుంచి 26వ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల్లో కనీస సమర్థ్యాలతో పాటు ఆయా తరగతి సామర్థ్యాలను సాదింపజేయాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల స్థాయిని పెంచి మన జిల్లాను ముందంజలోకి తీసుకెళ్లాలని తెలియజేశారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు నారాయణ, సుజాత్‌ఖాన్, ఉదయశ్రీ, ఉస్మాన్, రాష్ట్ర పరిశీలకులు పసుల ప్రతాప్, రిసోర్స్ పర్సన్స్ రవికుమార్, స్వామి, బైరీ సతీష్, శ్రీనివాస్, గంగయ్య, బలిరామ్, రూమ్ టు రీడ్ ప్రతినిధులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ యువతరానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆదర్శప్రాయుడని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోనేరు కోనప్ప, జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జడ్పీ చైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు, జడ్పీటీసీ అరిగేల నాగేశ్వరరావు, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, వైస్ ఎంపీపీ సుంకరి మంగపెంటయ్య, సర్పంచ్‌లు భీమేష్, శ్రీనివాస్, గోపాల్, కిష్టయ్య, నాయకులు కోవా సాయినాథ్, నిస్సార్ అహ్మద్ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : పట్టణంలో ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు పట్టణ బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థినిలకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.

మందమర్రి : మందమర్రి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఆదేశాలమేరకు 3వ జోన్ రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదుకుంటున్న పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన గడ్డం ఐలయ్య 3నెలలు క్రితం చనిపోవడం తో కూతురు అక్షయ ఇంజనీరింగ్ చదువుకు బాల్క ఫౌండేషన్ ద్వారా రూ.20,000 నగదును అందించారు. అనంతరం సింగరేణి ఎంవీటీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో 100యూనిట్ల రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జంగిలి రవీందర్, పట్టణ ఇన్‌ఛార్జి బత్తుల శ్రీనివాస్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికల సంపత్ పాల్గొన్నారు.

జైపూర్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు బలమూరి అరవింద్‌రావు ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అదేవిధంగా చెన్నూర్ నియోజకవర్గ కేంద్రం పార్టీ కార్యాలయంలో రక్తదాన శిభిరం నిర్వహించారు. ఇందారం గ్రామ పంచాయతి నాయకులు గడ్డం ప్రసాద్‌తో పాటు పలువురు నాయకులు రక్త దానం చేశారు. అనంతరం షెట్‌పల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ మంచిర్యాల ఏడీ రమేష్ ఉపాధి కూలీలతో కలిసి సర్పంచ్ మేడి రవి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం స్వరూప, ఆశా కార్యకర్తలు మల్లేశ్వరి, స్వరూప పాల్గొన్నారు.

జన్నారం : తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జాన్సన్ నాయక్ యువసేన ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అలాగే పూర్ణ చందర్ నాయక్ యువసేన ఆధ్వర్యంలో పేద ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జాన్సన్ నాయక్ యువసేన సభ్యులు ఫజల్ ఖాన్, నరసింలు, పూర్ణ పాల్గొన్నారు.

హాజీపూర్ : బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జన్మధిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు మొగిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. జడ్పీటీసీ పుస్కురి శిల్ప శ్రీనివాస్ నివాసంలో ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ మాజీ చైర్మన్ పస్కురి రామ్మోహన్‌రావు చెట్లను నాటారు. జిల్లా కేంద్రంలో రామ్మోహన్ రావు నివాసంలో రక్త దాన శిభిరం ఏర్పాటు చేశారు.

నస్పూర్ : నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పుస్కూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఫిలిం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పుష్కరి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో సీసీసీలోని సాయి అందుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే అందులో పాఠశాలకు రెండు బెడ్లను అందజేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కురి సుబ్బయ్య, మున్సిపల్ చైర్మన్ ఇసాంపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో సీసీసీ సాయి వద్ధాశ్రమంలో అల్పాహారం, పండ్లను పంపిణీ చేశారు. ఆర్కే-6 గనిలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి పాల్గొన్నారు.

తాండూర్ : కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పలు వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కేక్ కట్ చేశారు. బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ ఛైర్మన్ బత్తుల సుదర్శన్ పాల్గొన్నారు.

కాసిపేట : మందమర్రి ఏరియాలోని కాసిపేట-1వ గని, 2 ఇన్‌క్లైన్ గనుల్లో సోమవారం మంత్రి కేటీఆర్ జన్మధిన వేడుకలను టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. కాపిపేట-2 ఇంక్లైన్‌లో టీబీజీకేఎస్ ఫిట్ సెక్రెటరీ కారుకూరి తిరుపతి, సెగ్గం శ్రీనివాస్, మాస్కా రమేశ్, కొత్తపల్లి ఉదయ్, పిరిసింగుల రాజు, కాసిపేట గనిలో వొడ్నాల రాజన్న, నాయకులు జాడి శివ పాల్గొన్నారు.

వాంకిడి : మండలకేంద్రంలో సోమవారం తెలంగాణ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, జడ్పీటీసీ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సరండి సర్పంచ్ దుర్గం కమలాకర్, బంబారా మాజీ ఎంపీటీసీ వినోద్, బీఆర్ఎస్ నాయకులు అశోక్, కమలాకర్, సంతోష్ పాల్గొన్నారు.

ఖానాపూర్ రూరల్ : కేటీఆర్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే రేఖానాయక్ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే నియోజకవర్గ నాయకులు జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందిని శాలువాలతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన నివాసంలో ఆయనతో పాటు జాన్సన్ యువసేన సభ్యులు రక్తదానం చేశారు. పూర్ణచందర్ నాయక్ సైతం కేటీఆర్ జన్మదిన వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్ణచంద్రనాయక్ యువసేన ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు జాన్సన్ యువసేన, పూర్ణచంద్రనాయక్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

రెబ్బెన : మండల కేంద్రంలో సోమవారం ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆనంద్, జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ అహల్యాదేవి, ఎంపీటీసీ మోడెం సుదర్శన్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. గోలేటి డిస్పెన్సరీలోనూ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీబీజీకేయస్ డిస్పెన్సరి గోలేటి ఇన్‌చార్జి రాజు, మండల శ్రీనివాస్, పారా మెడికల్ సిబ్బంది, టీబీజీకేయస్ వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్‌రావు, టీబీజీకేయస్ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రకాష్‌రావు పాల్గొన్నారు. ఖైరిగూడ ఓసీ గని వద్ద కూడా కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

ఆదిలాబాద్‌టౌన్ : మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రంగినేని మనీషా నేతృత్వంలో సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. స్థానిక రిమ్స్‌లోని చిన్న పిల్లల వార్డులో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీసత్యసాయి నిత్యాన్నదాన సత్రంలో రోగులు, వారి సహాయకులకు అన్నదానం ఏర్పాటు చేశారు. స్వయంగా ఆమె వడ్డన చేశారు.

దస్తురాబాద్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం భూక్యా జాన్సన్ నాయక్ యువసేన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ చేసి, మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

కండ్లకు నల్లరిబ్బన్ కట్టుకొని దివ్యాంగుల నిరసన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కండ్లకు నల్లరిబ్బన్ కట్టుకొని సోమవారం దివ్యాంగులు నిరసన తెలిపారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నా కొనసాగుతుంది. ఇందులో భాగంగా సోమవారం దివ్యాంగులు కండ్లకు నల్ల రిబ్బన్‌లు కట్టుకొని ప్రభుత్వ వైఖరిని ఖండించారు. జిల్లా కేంద్రంలో ప్రత్యేక దివ్యాంగుల కాలనీ ఏర్పాటు చేసే వరకు తమ నిరసన కొనసాగిస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ ఇమ్రాన్ స్పష్టం చేశారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో అవకతవకలపై ఆందోళన

నవతెలంగాణ-ఖానాపూర్‌రూరల్



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సోమవారం నిరుపేదలు పట్టణంలోని స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తాలో రోడ్డుపై బైటాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల తీరును తప్పుబట్టారు. లక్కీ డ్రాలో తమ పేర్లు వచ్చినప్పటికీ పేర్లు తొలగించారని పలువురు ఆరోపించారు. తహసీల్దార్ వచ్చి సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ చారులత మద్దతు తెలిపేందుకు రాగా పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నిరుపేదల పక్షాన నిలిచేందుకు వస్తే పోలీసులు అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. అసలైన నిరుపేదలకే ఇల్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రతాప్ అన్నారు.